గౌరవనీయ న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు

సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.104 & 111/2015

ఉమ్మడి ఉత్తర్వు:

పిటిషనర్ల తరపున న్యాయవాదులు, ప్రతివాదుల తరపున న్యాయవాదుల వాదనలు విన్నాము. ఒకే దావా నుండి ఈ సివిల్ రివిజన్ పిటిషన్లు ఉత్పన్నమైనందున, ఈ ఉమ్మడి ఉత్తర్వు ద్వారా వాటిని పరిష్కరించబడెను

2. మోటారు ఎక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్-కమ్-II అదనపు జిల్లా జడ్జి, జగిత్యాల, కరీంనగర్ కోర్టులో (క్లుప్తంగా, విచారణ కోర్టు) ఓ.పి.నెం.10/2010 కేసులోని 3,4 ప్రతివాదులు ఈ కేసులో పిటిషనర్లు. సాక్ష్యాల విచారణ సమయంలో వారు రెండు దరఖాస్తులను దాఖలు చేసిరి. ఐ.ఎ.నెం.1375/ 2014లో సిరిసిల్ల పోలీసు స్టేషనులోని క్రైమ్.నెం. 57/2008లో దర్యాప్తు జరిపిన అధికారిని పిలవాలని కోరెను. ఐ.ఎ.నెం.1378/2014లో, డ్రైవరు, మొదటి ప్రతివాది యొక్క డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను తెలుపుటకు, వాహన డ్రైవర్ అనగా 2వ ప్రతివాదిని సాక్షిగా పిలవాలని కోరెను. విచారణ కోర్టువారు సదరు దరఖాస్తులను వేరు వేరు ఉత్తర్వుల ద్వారా వరుసగా, తేది.01-12-2014 మరియు తేది.05-12-2014 నాడు కొట్టివేయగా, ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషన్లు దాఖలు చేయబడెను.

3. ఐ.ఎ.నెం.1375/2011 కి సంబంధించి, చార్జ్ షీటులో ఎల్.డబ్ల్యు-3గా పేర్కొన్న అప్పటి సిరిసిల్ల పోలీసు స్టేషన్ ఎ.ఎస్.ఐ. కె. శ్రీనివాస్, డ్రైవరును అరెస్ట్ చేసారని, సమన్లు చేయబడిన వ్యక్తి చార్జ్ షీటును దాఖలు చేసారని, సదరు ఐ.ఎ.ను కొట్టివేయడమయినది.చార్జి షీట్ దాఖలు చేయడమనేది వివాదాంశం కాదు, అయితే అప్లికేషన్ నిలబడదని తీర్మానించడ మైనది. విచారణ కోర్టు వారి సదరు ఉత్తర్వుతోనేను ఏకీభావిస్తున్నాను

4. వాహన డ్రైవరుకు సమన్లు జారీ చేస్తూ ఐ.ఎ.నెం.1378/2014లోని ఉత్తర్వుకు సంబంధించి, వాహన డ్రైవరు లెర్నింగ్ లైసెన్స్ కలిగి ఉన్నారన్న అంశానికి సంబంధించి చార్జి షీటులోనిఅంశాలు సరిపోతాయని విచారణ కోర్టు గమనించింది.

చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ను, వాహన డ్రైవరు కలిగి లేదని, ప్రమాదం రోజున వాహనాన్ని నడిపాడని రుజువు చేసే బాధ్యత భీమా కంపెనీ పై ఉందని విచారణ కోర్టు పరిగణించవల్సినది. విషయం దృష్ట్యా, ఇక్కడ పిటిషన్ దారులు చేపట్టిన వాదనలకు సమర్ధమైన తీర్పు కోసం డ్రైవరు ఉనికి అవసరం. కావున, విచారణ కోర్టు వారి తీర్పు సరైనది కాదు, కనుక తదను సారంగా కొట్టివేయడమైనది. ఐ.ఎ.నెం.1378/2014 పర్యవసానంగా అనుమతించడమయినది.

5. ఫలితంగా సి.ఆర్.పి.నెం.104/2015 ను కొట్టివేసి, సి.ఆర్.పి. నెంబరు.111/2015 ను అనుమతించడమయినదిఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.రెండు సివిల్ రివిజన్ పిటిషన్లలో ఏవేనీ ఇతరత్రా పిటిషన్లు పెండింగులో ఉంటే అవి కూడా పరిష్కరించబడెను

న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు

తేదీ: 30.11.2015టి

జేఎంఆర్